జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం | 25 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 3

## ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

### ప్రణవ్ సహకారంతో రెనె హాస్పటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు.



*హుజురాబాద్, నవంబర్24,ప్రజాజ్యోతి:*

హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ప్రణవ్ సహకారంతో

మిగతా 2 లో...



## అబద్ధాలు ఆడటంలో...

# రేవంత్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వాలి

**మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ కి గట్టిగా గుణపాఠం చెప్పారు**

**కూలిపోయిందన్న కాళేశ్వరమే కాంగ్రెస్ కు దీపం అయ్యింది**

**దళితులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి**

**వెంటనే దళిత బంధు అమలు చేయాలి**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

*హుజురాబాద్, నవంబర్24,ప్రజాజ్యోతి:*

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడటంలో పీహెచ్ డి తో పాటు డాక్టరేట్ ఇవ్వచ్చని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవ చేశారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్ పంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు తప్పా నిజాలు రావడంలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సంపూర్ణంగా పూర్తి చేయలేదని అన్నారు. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మహారాష్ట్రలో అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగానే గుణపాఠం చెప్పారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడ సభలో దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అటు దేవుళ్ళను మోసం చేశారని, దేవుళ్ళ మీద ఒట్లు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రి కి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూని

మిగతా 2 లో...

### క్రీడల్లో మిర్యాలగూడ గురుకులం

## విద్యార్థినీల సత్తా

– రాష్ట్ర స్థాయికి ఎంపికైన 15మంది విద్యార్థులు

– అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం..



*చిగురుమామిడి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి)*

మండల పరిధిలోని ఎస్టీ గురుకులం పాఠశాల విద్యార్థినీలు పలు రకాల క్రీడల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్–19 విభాగంలో ఒక్క స్కూల్ నుంచే 15మంది ఎంపిక కావడంతో విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, పీడీ సునీత, పీఈటీ నాగమణి, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. మిర్యాలగూడలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో ఐదుగురు విద్యార్థినీలు పాల్గొనగా ముగ్గురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అలాగే నల్గొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగా పోటీల్లో 8మంది పాల్గొనగా ఐదుగురు, అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన హ్యాండ్ బాల్ ,సాఫ్ట్ బాల్ పోటీల్లో ఒక్కొక్కరుగా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అలాగే, భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ఒకరు రాష్ట్ర జట్టులో స్థానం పొందారు. ఫుట్ బాల్ క్రీడలోనూ నలుగురు సత్తా చాటారు. వివిధ రకాల క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులను మిర్యాలగూడ మండల ప్రజలు అభినందిస్తున్నారు.



### సేవ చేయడం కోసం వచ్చాను

## ఆశీర్వదించండి

**పట్టభద్రులకు బాసటగా నిలుస్తా..**

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**కరీంనగర్ పట్ట భద్రులతో ముఖా- ముఖి సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 24, ప్రజాజ్యోతి*

విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు. శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో

మిగతా 2 లో...

## కక్షిదారులకు ఇ-సేవా కేంద్రం ద్వారా డిజిటల్ సేవలు

**జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్**



*సుల్తానాబాద్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి)*

కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందించేందుకు ఇ–సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. సుల్తానాబాద్ కోర్టులో ఏర్పాటుచేసిన ఇ–సేవా కేంద్రాన్ని ఆదివారం జడ్జి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే తెలంగాణలో నేడు వర్చువల్ విధానం ద్వారా 65 కోర్టులో ఇ– సేవా కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. కేసు స్థితిగతులు, తదుపరి విచారణ తేదీ, సంబంధిత విచారణలు స్వీకరించడం, సర్టిఫైడ్ కాపీల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, ట్రాఫిక్ చలాన్లు జరిమానాలు ఆన్లైన్లో చెల్లించడం, ఇ–ములఖాత్ అపాయింట్మెంట్ ద్వారా జైల్లో ఉన్న బంధువులను కలవడానికి సహాయపడడం లాంటి పలు సేవలను ఇ– సేవా కేంద్రం ద్వారా కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపి దూడం ఆంజనేయులు, ఎస్ఐ శ్రవణ్ కుమార్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, అకారపు సరోత్తం రెడ్డి, వోడ్నాల రవీందర్, బోయిని భూమయ్య, పెగడ శ్యాంసుందర్, సామల రాజేంద్రప్రసాద్, మల్యాల కరుణాకర్, రుద్రారపు నర్సయ్య, వడ్లకొండ రవికిరణ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అబద్ధాలు ఆడటం లో రేవంత్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి...)

అయిపోయిందని, ఎక్కడ చూసినా అరాచకమే నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం తో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పంట పొలాలు సస్యశ్యామలమైనయని వాటిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై కూలిపోయిందని అపవాద వేశారని అన్నారు. కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరమే కాంగ్రెస్ పార్టీకి కి దీపం అయిందన్నారు. కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్ ప్రజల మంచినీటి కోసం 20 టీఎంసీలు అవసరమవుతుందని, వెంటనే కాళేశ్వరం నుంచి టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎలా చెప్పరని ఆయన ప్రశ్నించారు. దీంతోపాటు మూసీ నదిలో కూడా 5 టీఎంసీల నీళ్లతో కలుపుతానని ఎలా చెప్పారో చెప్పాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కాళేశ్వరం కూలింది అంటుంటే మరోవైపు వారి మంత్రులే గడచిన పదేళ్లలో తెలంగాణలో అత్యధికంగా వ్యవసాయ ఉత్పత్తులు జరిగాయని, ఇంకో మంత్రి కాళేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు నీళ్లు అందిస్తామని ఎలా చెప్పారని అన్నారు. పైవన్నీ చూస్తే కాళేశ్వరం ప్రాజెక్టుపై కావాలనే ముఖ్యమంత్రి అపవాదులు వేశారని ప్రజలందరికీ అర్థమైందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల కోసం ఎన్నో ఆలోచనలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటికి కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండితే కేసీఆర్ పాలనలో 10 ఏళ్లలో ఒకకోటి 54 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందని అన్నారు. స్వయంగా దేశ ప్రధాని లోక్సభ లోనే నీళ్ల విషయంలో కెసిఆర్ ను పొగిడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఒకటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతులని అన్ని విధాల మోసం చేసిన ప్రభుత్వం వారోత్సవాలు ఎలా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇలా కాలోనే ఫార్మస్ కంపెనీకి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారని అన్నారు. 19 జులై 2024 ఫార్మా సిటీకి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారని అన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే ప్రాంతంలో గుడ్లు పెట్టని ప్రదేశమని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు పచ్చి అబద్ధమని, రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఫార్మసిటిని రద్దుచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారని, రెండో విడత దళిత బంధుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు కోసం హుజురాబాద్ లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టులను ఆపివేసి దళిత బంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు దళితులకు అండగా ఉంటూ వారి సమస్యలపై నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఆడ్ గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాజీ చైర్మన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## సేవ చేయడం కోసం వచ్చాను ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు .317 G.O తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు. నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యోగులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజమా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

## ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి...)

రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని, సమాజంలో మంచిని మానవీయ కోణంలో చూడడం ముఖ్యమని లాభార్జన లేకుండా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని, ఇలాంటి వైద్య శిబిరాలు హుజురాబాద్ లో మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, నేరేళ్ల మహేందర్ గౌడ్, దేశిని కోఠి, పొనగంటి మల్లయ్య, తిప్పారపు సంపత్, పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్, లంకదాసరి లావణ్య, పుష్పలత, రాధ, అరవింద్, తరుణ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు...

## పద్మశాలి యువత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**కోరుట్ల, నవంబర్ 24 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘంలో పద్మశాలి యువత ఆధ్వర్యంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం విజయవంతమయ్యింది. ముఖ్య అతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నీలం శ్రీనివాస్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలం శ్రీనివాస్ మాట్లాడుతూ చలికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధుల నుండి కాపాడుకోవాలని, డెంగ్యూ, చికెన్ గున్యా బారిన పడకుండా దోమలు నివసించే నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలికాలంలో దమ్ము, దగ్గు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు అవసరమయ్యే ఉచిత వైద్య శిబిరం యువత ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మిట్టపల్లి రాజేష్ మాట్లాడుతూ ఇప్పుడు అంతా వైరల్ జ్వరాల సీజన్ నడుస్తుందని, పది సంవత్సరాల లోపు పిల్లలు జ్వరాల బారినపడకుండా ద్రవ పదార్థాలు, సి.విటమిన్లు ఎక్కువ ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. చలికాలంలో చిన్నపిల్లలు జలుబు, దగ్గు బారిన పడే అవకాశం ఎక్కువ ఉంటుందని, చిన్నపిల్లలకు వెచ్చటి దుస్తులు ధరించాలని, ఇంట్లో గదుల టెంపరేచర్ కూడా వెచ్చగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ మధు శ్రీలు మాట్లాడుతూ ఇలాంటి పెద్ద శిబిరాల్లో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని, యువత ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని కొనియాడారు. శిబిరంలో సుమారు 500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు యువత ఆద్యక్షుడు జక్కుల ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పెండెం గణేష్, పోపా అధ్యక్షులు అందే శివప్రసాద్, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, నాయకులు గడ్డం మధు, యువత కార్యవర్గం బండి సురేష్, చింతగింది ప్రేమ్, రాడం మహేందర్, రుద్ర విగ్నేష్, కటకం శివ కుమార్, గాజెంగి మనీష్, పద్మశాలి సంఘం కార్యవర్గం బండ్ల రవికుమార్, గోసికొండ కుమారస్వామి, అందే రాజ్ కుమార్, రుద్ర సురేష్, పడాల గణేష్, ఎక్కలి దేవి రామచంద్రం, నల్ల ప్రశాంత్, దైవశెట్టి వంగరి గణేష్, అల్లే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఖని లో కాంగ్రెస్ పార్టీ సంబురాలు



**గోదావరిఖని, నవంబర్ 24, (ప్రజాజ్యోతి)**

రామగుండంలో నర్సింగ్ కళాశాలకు రూ.26కోట్లు మంజూరు చేసి 60 సీట్లతో అనుమతి లభించడం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వెలిబుచ్చాయి. ఆదివారం గోదావరిఖనిలో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రామగుండం నగర మేయర్ బంగి అనీల్ కుమార్, పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టీపీసీసీ సెక్రటరీ కాల్వ లింగస్వామి మాట్లాడుతూ రామగుండం ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా శ్రేయస్సునే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై బురద జల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేజీ టు పీజీ విద్య అని ప్రజలను మోసం చేశారని, అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి తద్వారా ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. నర్సింగ్ కళాశాల ఇంటిగ్రేటెడ్ కళాశాలలను జీఓ నెం.183 ఇంటిగ్రేటెడ్ స్కూల్ జీఓ నెం.ఆర్టీ 223, జీఓ ఆర్టీ నెం.190 ఎస్ఈ(ట్రెజరీ) డిపార్ట్మెంట్ మంజూరు కావడం హర్షనీయమన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల మాల ధారణ



**మల్లాపూర్ నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

మండలంలోని కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన 20మంది స్వాములు ఆదివారం సౌడాల వినోద్ వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో మాల ధారణ స్వీకరించారు. మాలాధారణ స్వీకరించిన వారిలో గురు స్వాములు బట్టు రవి, నారాయణ, రామ్ రెడ్డి, సుధాకర్, గంగారెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ సంతోష్ లతో పాటు పలువురు స్వాములు మాలధారణ స్వీకరించారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస వేడుకలు



**మల్లాపూర్ నవంబర్ 24, ప్రజాజ్యోతి:**

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామ లింగేశ్వర స్వామి ఆలయంలో జగిత్యాల జిల్లా పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళలు ఉపాధ్యాయులు కార్తీకమాస పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ, శ్రీనివాస్, లక్కడి శ్రీనివాస్, కుంబాల శ్రీనివాస్, లక్ష్మన్న, సురేఖ, జమునారాణి, కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి జక్కల నవీన్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాలలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

## డిసెంబర్1న మాలకులస్థులు తరలిరండి



**జమ్మికుంట, నవంబర్24, ప్రజాజ్యోతి:**

హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో డిసెంబరు ఒకటిన నిర్వహించే మాలల సింహగర్జన పోస్టర్ ని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు..ఈ కార్యక్రమానికి మాలల సింహ గర్జన సభ స్టేట్ కో చైర్మన్ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని మాలలు అందరూ ప్రతి ఇంటి నుంచి కదిలి డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.. గత 30 ఏళ్లుగా మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ ,తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల, మాల అనుబంద కులాల సభ్యులందరూ హైదరాబాద్ పట్టణంలో మాలజన జాతరను తలపించేలా హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.. అనంతరం శీలం రాజు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు అందరూ ప్రతి ఇంటి నుంచి సద్ది కట్టుకొని రావాల్సిన అవసరం ఉందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో మాలల సంఖ్యను తక్కువ చూపించే కుట్ర జరుగుతుందని వందమంది ఉన్న మాలలను పది మంది ఉన్నారని చూపించే ప్రయత్నం చేస్తున్న వాళ్లకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం మన మీద ఉందని తెలియజేయడం జరిగింది. కోడిగూటి మొగిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా తమ సహాయసహకారాలను అందించి ఈ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరిగింది.. గూడపు సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సామాజిక ఆర్థిక రాజకీయ విషయాలలో ఐక్యత చూపించి అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు కోడం సుధాకర్, ఎలబద్రి రాజమౌళి, తలగంప రాములు, పానుగంటి యాదగిరి, న్యాత ఆనంద్ ,మాదాసు మొగిలి , జాన్ వెస్లీ , రామ్ రాజబాబు, సుంకరి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కర్నే నర్సయ్య, భోగం చిరంజీవి, తాడం దిలీప్, నరేందర్, ఎలబద్రి సమ్మయ్య, పోతుల ఎల్లయ్య , మాల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చొప్పదండి, నవంబర్24 (ప్రజాజ్యోతి):**

ఇటీవల చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన కట్టెకోల లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య దాతలు సాయం అందించారు. గూడ్స్ ఆటో డ్రైవర్ యూనియన్ 5000 రూపాయలు, బియ్యం ఇవ్వగా మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ 1000 రూపాయల నగదు 50 కిలోల బియ్యం సాయంగా అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇవ్వడం పట్ల తారా లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిమ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**కరీంనగర్ టౌన్, నవంబర్24,ప్రజాజ్యోతి,**

కరీంనగర్ నగునూరు ప్రతిమ హాస్పటిల్ ఆధ్వర్యంలో మంకమ్మతోటలోని ప్రతిమా అర్బన్ హెల్త్ సెంటర్ లో ఆదివారం ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ప్రతిమ హస్పిటల్ రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ రావు,14 డివిజన్ కార్పొరేటర్ మహేశ్,34 డివిజన్ కౌన్సిలర్ బర్కత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హస్పిటల్ రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్, థైరాయిడ్ సమస్యలు,గుండె సంబధిత వ్యాధులు కీళ్ల నొప్పుల సమస్యలు,కడుపు ఉబ్బరం, లివర్ సంబధిత వ్యాధులు,శ్వాస వ్యాధులు,జ్వరం , సాధారణ జబ్బులు,కంటి సమస్యలు,స్త్రీ లకు సంబందించిన వ్యాధులు,పిల్లల వ్యాధులకు దాదాపు 563 మందికి ఉచితముగా వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు,వైద్య పరీక్షలు అవసరం అయిన వారికి కరీంనగర్ నగునూర్ ప్రతిమ హాస్పటిల్ కి రీఫర్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.రఘునాథ రావు,ప్రతిమ హస్పిటల్ డాక్టర్ల బృందం ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి కళాకారులకు సన్మానం



**చొప్పదండి, నవంబర్24 (ప్రజాజ్యోతి):**

రామడుగు మండలం వెంకట్రావుపల్లి రామాలయంలో చొప్పదండి కళాకారులకు హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్యస్వామి సన్మానం చేశారు. శ్రీరామ విగ్రహ ప్రతిష్టసందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు చొప్పదండి హనుమాన్ భజన మండలి, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు హాజరయ్యారు. హనుమాన్ చాలీసా పారాయణం చేసి భజనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, బత్తుల రవిలను విద్యారణ్యస్వామి సన్మానించారు. సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి, పెంతికల రమ, గుర్రం జయప్రద, విజయలను ఆశీర్వదించి సత్కరించారు.

## అసిస్టెంట్ యోగా టీచర్ గా పతాంజలి సర్టిఫికెట్ అందుకున్న డాక్టర్ బొల్లి ఐలయ్య



**చిగురుమామిడి, నవంబర్24 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బొల్లి ఐలయ్య కరీంనగర్ పట్టణంలో యోగా ట్రైనింగ్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ముత్యాల రమేష్ దగ్గర కొన్నిసంవత్సరాల నుండి డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ ,బొల్లి అఖిల ,బొల్లి విష్ణువర్ధన్ లు యోగ ప్రాక్టీస్ చేస్తున్న వీరికి యోగ టీచర్ గా పతాంజలి సర్టిఫికెట్ ను కరీంనగర్ ఆర్డీఓ కే మహేశ్వర్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు.చిగురుమామిడి మండలానికి చెందిన వీరి ముగ్గురు కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ చేతుల మీదుగా యోగా టీచర్స్ గా నియామక పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో భారత్ స్వాబీమాన్ ముఖ్య సంరక్షకుడు డివి రావు,కొండ లక్ష్మణ్,మధు,మనోజ్,అరుణ్ జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా



**చొప్పదండి, నవంబర్24 (ప్రజాజ్యోతి):**

రామడుగు మండలం వెంకట్రావు పల్లి లో సీతారాముల స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగానిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు చొ ప్పదండి సాయి మహిళా సేవా సమితి సభ్యులు కార్యక్రమానికి హాజరై హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేసి సేవాసమితిని అభినందించారు. సమితి సభ్యులు దండే లావణ్య, దూస లావణ్య ఆరధ, బ్రాహ్మణపల్లి లత, కొంజర్ల లీలారాణి పాల్గొన్నారు.

## ప్రజా పాలన వజ్రోత్సవాలలో సాంస్కృతిక సారధి ప్రదర్శన



**చొప్పదండి,నవంబర్24 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఏడాది కాలంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు పాటల రూపంలో వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆదివారం పలు ప్రదర్శనలు ఇచ్చారు. 6 గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బిఎస్ఎన్ఎల్,తపాల కేంద్రాల ప్రధాన కూడల్లలో, గుంటూరు పల్లి చెల్మెడ ఆస్పత్రి కమాన్ వద్ద పాటలు పాడుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతు రుణమాఫీ,గృహజ్యోతి ఉచిత కరెంటు,గృహలక్ష్మి సబ్సిడీ ద్వారా గ్యాస్,మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం,50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పన, రెసిడెన్షియల్ స్కూల్లో మెరుగుపరచడం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం తదితర పథకాలపై పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి,ఓల్లాల వాణి,పొద్దుపోడుపు శంకర్,కైరి తిరుపతిగౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీపటేల్,పంతంగి అర్చన, చిలుమలరాదా, గసికంటి సంధ్య, కంసాని ఉదయ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రుక్మపూర్ సైనిక పాఠశాలలో ఎన్ సి సి దినోత్సవం



**చొప్పదండి, నవంబర్24 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఆదివారం ఎన్ సి సి దినోత్సవం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కెసిరావు, ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్సిసి ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. ఎన్సిసి కేర్ టేకర్ చిరంజీవి అవగాహన సదస్సు, స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. జెవిపి ప్రమోద్ రాజు, లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, నాగమణి, శ్రీధర్, సతీష్ పాల్గొన్నారు.